''సాయంత్రం బండికేరా హారతి వస్తోంది... గుర్తుందా?'' ఏదో సైన్స్ జర్నల్ దీక్షగా చదువుకుంటున్న కి శోర్ తలఎత్తి తల్లి వంక ఓసారి చూసి మళ్ళీ పఠనంలో నిమగ్నమయ్యాడు.

రెండు నిముషా లు నిశ్శబ్దంగా ఉండి ఏదో పని ఉన్నట్టుగా కిచెన్‌లోకి వెళ్ళి మళ్ళీ వచ్చి ''స్టేషన్‌కు వెడుతున్నావామరి..?'' అడిగింది శకుంతల.

# అన్నంరాజు వేణుగోపాల శ్రీనివాసమూర్తి

ఆడిగిన కాసేపటికి ''అ . ఏమిటన్నావ్?'' అంటూ పుస్తకం మూసి పక్కన పెడుతూ అడిగాడు కిషోర్. మళ్ళీ చెప్పింది శకుంతల.

''వెళ్ళాలంటావా?'' నిరాసక్తంగా చూశాడు.

''ఆదేవిట్రా అట్లా మాట్లాడతావ్... అది మనల్ని చూడాలని అంత ప్రేమగా వస్తూంటేను!''

''పోనీ నువ్వూ రారాదు ?''

''నేనెందుకురా అంత దూరం. ఆటోలో నా వళ్ళు హూనమవుతుంది. అసలే ఆయాసం మనిషిని నువ్వేం దానితో ఎక్కువగా మాట్లాడక్కర లేదులే. అదే గలగలా మాట్లాడేస్తుంది. చాలా చురుకైన పిల్ల. ఎప్పుడో చిన్నప్పుడు చూసినట్టున్నావ్. ఎందుకైనా మంచిది. ఇదిగో ఈ ఫొటో దగ్గర పెట్టుకో'' అని కార్డ్‌సైజ్ కలర్‌ఫొటో ఒకటి కొడుక్కి అందించింది.

ఒకసారి ఆ ఫొటోను పరిశీలించి షర్ట్‌జేబులో పెట్టుకున్నాడు కిషోర్.

''ఎలా వుందిరా హారతి?'' కొడుకు మనోభావం తెలుసుకోవాలని కుతూహలపడింది శకుంతల.

ఇంతలో ఫోన్ మోగడంతో అవతలి రూమ్ వైపు వెళ్ళాడు కిషోర్. ఎవరో ఫ్రెండ్‌తో ఇంగ్లీష్‌లో మాట్లాడి వస్తూంటే విషయం ఏమిటని అడిగింది శకుంతల.

''ఆదివారం ఫిజిక్స్ లెక్చరర్ ఇంట్లో సెమినార్ వుందట. రమ్మని ఇన్‌వైట్ చేశారు'' చెప్పాడు కిషోర్.


విసుగ్గా చూసింది శకుంతల.

''ఈసారి ఆదివారం ఎక్కడికీ వెళ్ళకు. హారతికి ప్లానిటోరియమ్, మ్యూజియమ్, జూపార్క్ చూపిద్దువుగాని... ఎప్పుడూ వుండే సెమినార్లేగా..''

తల్లి వంక నిర్లిప్తంగా చూసి నవ్వి ''నాకో కప్పు కాఫీ ఇస్తావా?'' అని టి.వి. ఆన్ చేసి ఏదో క్విజ్ ప్రోగ్రామ్ వస్తూంటే ఆసక్తిగా చూస్తూండిపోయాడు.

కాఫీ అందిస్తూ కొడుకు వంక, టి.వి.వంక ఓసారి చూసి 'ఏమిటో వీడి ప్రపంచం, వీడూనూ. ఒక సరదాలేదు, సంతోషమూ లేదు. ఫ్రెండ్సందరూ పెళ్ళిళ్ళు చేసుకుని పిల్లల్ని కంటూంటే వీడికా ధ్యాసే లేదు. ఎప్పటికి మారతాడో ఏమో?' అనుకుని దీర్ఘంగా నిట్టూర్చింది శకుంతల.

ప్రోగ్రాం ఏదో మారినట్టుంది. టి.వి. ఆఫ్ చేసి



# చలాకీ అమ్మాయిలు చక్కని అబ్బాయిలు

అడల్ట్స్ ఓన్లీ కథ! A

సోఫాలో నడుంవాల్చాడు. ఆ ప్రక్కన ఛైర్‌లో కూర్చుంటూ ''హారతి ఫొటో ఎలావుందిరా కిషోర్?'' అడిగింది వ ళ్ళీ.

''బావుందమ్మా!'' అనేసి కళ్ళు మూసుకున్నాడు ఓ కునుకు తీయడానికి ప్రయత్నిస్తూ.

''అమెరికాలో రెండేళ్ళుండి చదువుకుని వచ్చింది. అయినా ఇసుమంత కూడా గర్వం లేదు. క్రిందటేడాది వాళ్ళన్నయ్య పెళ్ళికి వెళ్ళినప్పుడు చూశాను. ఎంత మర్యాద, ఎంత వినయం, ఎంత అణకువ! ఆ పెళ్ళిలో అందరి కళ్ళు దీనిమీదే అనుకో. సొంత చెల్లెల్ని కాకపోయినా నేనంటే ప్రాణం పెడతాడు వాళ్ళ నాన్న. కలిమి, చెలిమి కలిగిన మంచి కుటుంబం. భగవంతుడి దయవల్ల హారతి ఈఇంటికోడలైతే...''

''అమ్మా.. నాకిప్పుడప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదు. ఆ అమ్మాయి ఎదుట ఈ విషయాలేవీ మాట్లాడకు'' అని చిరాగ్గా బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రం ఐదు గంటల వేళ సిమ్మెంట్‌కలర్ జీన్స్‌ప్యాంట్ మీద బ్రౌన్ కలర్ టీషర్ట్ వేసుకొని డీసెంట్‌గా తయారై స్టేషన్‌కు వెళ్ళాడు కిషోర్. ట్రైన్ కరెక్ట్ టైమ్‌కే వచ్చింది.

రోజ్ కలర్ ఫారిన్ శారీలో దివినుండి భువికి దిగివచ్చిన దేవకన్యలా రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్‌లోంచి దిగిన హారతిని ఫొటోలో చూసేవున్నాడు కాబట్టి గుర్తుపట్టడం పెద్దకష్టమేం కాలేదు కిషోర్‌కి. గబగబా దగ్గరికి వెళ్ళి ''మీరే కదా హారతి. ఐయామ్ కిషోర్. రండి వెడదాం.'' చిరునవ్వుతో అని ఆమె చేతిలోని సూట్‌కేస్ అందుకున్నాడు.

''ఓ... ఆర్‌యూ కిషోర్!'' అంటూ అతని భుజాల మీద చేతులు వేసి చెక్కిలి మీద గాఢంగా చుంబించింది హారతి. ఈ ఆకస్మిక చర్యకి ఆశ్చర్యపోయాడు కిషోర్. ఎవరైనా చూశారేమోనని అటూ, ఇటూ చూసి, కర్చీఫ్‌తో బుగ్గ తుడుచుకొని ఆమెవంక తీవ్రంగా చూసి, ''పదండి వెడదాం!'' అన్నాడు.

''అండీ... గిండీ ఏమిటి బావా! 'హారతీ!' అని పిలు. ఐయామ్ వెరీ గ్లాడ్ టూ సీ యూ..'' అంటూ చేయి పట్టుకొని అతని కళ్ళల్లోకి చూసింది ప్రేమగా. చిత్రంగా చూశాడు కిషోర్.

జీవితంలో ప్రప్రథమంగా ఓ ఆడపిల్ల తనని ముద్దుపెట్టుకొని చేయి పట్టుకోవడం వింతగా వుందతనికి. గుండెవేగంగా కొట్టుకున్నట్టనిపించింది. ఆ స్పర్శతో 'సముద్రమివ గాంభీర్యం' అన్నట్లుండే అతనిలో ఓ చిన్న భావ



# శృంగారానికీ సెన్స్ ఉండాలి!

నవరసాల్లో శృంగారానికి ప్రత్యేక స్థానం ఇచ్చారు మన కవులు. అందుకే శృంగారాన్ని రసరాజం అన్నారు. కాని శృంగారం శృతిమించితే అశ్లీలానికి దారితీస్తుంది. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా దాని ప్రభావం సంసారంపైన ఉండకుండా చూసుకోవాలి. సంసారంలో అసంతృప్తి ఇద్దరి ఆరోగ్యంపైన, పరోక్షంగా కుటుంబ వాతావరణంపైన ప్రభావాన్ని చూపిస్తుందంటున్నారు డాక్టర్లు. ఇద్దరిలో ఏ ఒకరికి మూడ్ సరిగా లేకున్నా రెండోవారు ఢీలా పడిపోకుండా నేర్పుగా, ఓర్పుగా పరిస్థితిని తమకనుకూలంగా మార్చుకోగలగాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఇద్దరూ కలిసి చర్చించుకోవడం, దానికి పరిష్కారమార్గాలు కనుక్కోవడం చేయాలి. మారుతున్న సామాజిక పరిస్థితులు అందరినీ ఒత్తిడికి గురిచేస్తున్నాయి. భార్యాభర్తల ప్రవర్తనలో మార్పు ఇద్దరికే స్పష్టంగా తెలుస్తుంది. చాలా కుటుంబాలలో చీటికీ మాటికీ భార్యభర్తలు పోట్లాడుకుంటుంటారు. దీనికి కారణం చిన్న చిన్న విషయాలే. ఈ కారణంగా వారి దాంపత్య జీవితంలో ఒడిదుడుకులు ఏర్పడి పరోక్షంగా పిల్లల పెంపకం, కుటుంబ సంబంధాల విచ్ఛిత్తికి దారితీస్తాయి. కొందరు ఇంటికి లేటుగా వస్తుంటారు. అలాంటివారిపై చిర్రుబుర్రులాడితే ప్రయోజనం ఏమీ కనిపించదు, సరికదా ఎన్నో ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది. కుటుంబం గురించి పట్టించుకోని వారికి ప్రస్తుతం ఏం జరుగుతుందో, కుటుంబం ఏమైపోతుందో ప్రాక్టికల్‌గా వివరించగలగాలి. ఈ ప్రాక్టికల్స్ తెరవెనుక నుంచి చేస్తున్నది మీరేనని ఆయనకు తెలియకుండా ఉంటే మంచిది. అనేక కారణాల వలన కుటుంబ సంబంధాలలో విపరీతమైన మార్పులు వస్తున్నాయి. చాలా మంది భార్యభర్తలు శృంగారానికి దూరంగా ఉంటున్నారు. ఇద్దరి మధ్యా ఏదో తెలియని అగాధం వారిని దూరంగా ఉంచుతోంది. భార్యాభర్తల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకుంటే మంచిది. శృంగారం ఎన్నో మానసిక రుగ్మతలకు చక్కని మందని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. భార్యభర్తలిరువురు ఒకరి ఇష్టాయిష్టాలను మరొకరు తెలుసుకుని ఆచరిస్తే వారి సాంసారిక జీవితం సుఖవంతమవుతుంది. శృంగారాన్ని నిర్లక్ష్యం చేసేవారిలో జడత్వం, విసుగు ఆవరిస్తుంది. అందమైన మేకప్, సువాసన పార్ట్‌నర్‌ని ప్రభావితం చేస్తుందంటున్నారు. దాంపత్య జీవనానికి కావాల్సింది పార్ట్‌నర్స్ ఇద్దరి మధ్య అవగాహన. అలాగే ఒకరి బాడీ లాంగ్వేజ్ మరొకరు తెలుసుకోవడం కూడా అవసరమే. సంసారంలో సరిగమలు చక్కగా పలకాలంటే శృంగారమనే సంగీత ప్రక్రియ గురించి ఇద్దరికీ అవగాహన ఉండి తీరాల్సిందే!

— వి. పృథ్వీప్రసాద్

ప్రకంపనం ప్రారంభమైం.

''ఏంటి బావా సంగతుల నన్ను మరిచిపోయావేమోనని ఎంత భయప డ్డానో తెలుసా... ఎప్పుడో వ్వుడు చూడటం. అత్తయ్య అప్పుడప్పుడూ వస్తూండేది కాని నువ్వు మ త్రం ఒక్కసారి కూడా తిరిగి చూడలేదు. ఏం. అంత కాని వాళ్ళమయ ్మా?''

ఆటోలో కూడా కిషోర్ని నుకుని కూర్చుని తన రెండేళ్ళ అమెరికా అను భవాలు చెప్పసాగింది హారత డిస్నీలాండ్, స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, నయాగరా వాటర్‌ఫాల్, మ్యూజియమ్ ఆఫ్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ అంటూ తను చూసిన వింతలూ, విశేషాలూ చెప్తు టే ఆసక్తికరంగా వింటున్నాడు కిషోర్.

సడన్‌గా కుడికన్ను మీద చేయి పెట్టుకొని ''అబ్బ'' అంది.

''ఏమైంది హారతీ!'' గాభ రాగా చూశాడతను.

''కంట్లో ఏదో పడ్డట్టుంద .. కాస్తచూడు బావా!'' అంటూ మరింత దగ్గ రగా వచ్చి కన్ను తెరిచి చూ ంచింది.

''ఉండు... ఊదుతాను'' అంటూ కిషోర్ ఆమెకంటిలోకి పెదవులతో మృదువుగా ఊదసాగాడు.

''అబ్బ... మంట... మం '' అంటూ అతన్ని పెనవేసుకుపోయింది లతలా హారతి.

''ఉండు హారతీ! అలా క ్ను మూసేస్తే ఎలా చూడను?'' అంటూ ఆమె కన్ను విప్పార్చి మళ్ళీ ఊదా ు.

మొత్తానికి ఓ మూడు ని ుషాల గందరగోళం తరువాత చిన్నపురుగొకటి బయటికి వచ్చింది.

''హమ్మయ్య!'' అని అత భుజం మీద తలవాల్చి రిలాక్సయింది హారతి. ఆమె చొరవకి విస్తుబోతున్న డు కిషోర్.

★ ★ ★

హారతి ఆత్మవిశ్వాసం, ప ్ధదల కలిగిన అమ్మాయి. ఏదైనా అనుకుందంటే సాధించితీరాల్సిందే! కలిసి చ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని అమెరికా వెళ్ళి ఉన్నత విద్యనభ్యసించి ది. ఆమెకి తల్లిదండ్రులు ఓ నాలుగైదు మంచి సంబంధాలు చూశారు. వా ంతా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌గానో, డాక్టర్స్‌గానో విదేశాలలో సెటిలైన సంబ లే. హారతికి ఎందులోనూ తీసిపోనివాళ్ళే.

''నాకు పెళ్ళి చేసుకొని ఇ ండియాలోనే ఉండాలని ఉంది. ఐడోంట్ వాంట్ టు సెటిల్ ఎబ్రాడ్. నాకు చ్చిన వ్యక్తిని నేనే సెలెక్ట్ చేసుకొని మీకు చూపి స్తాను. అప్పటిదాకా దయ ే నా పెళ్ళి ప్రసక్తితేకండి'' అని చెప్పింది తల్లిదం డ్రులకి హారతి.

'రోజులు మారుతున్నాం . ఆలోచనలూ మారుతున్నాయి. అన్ని కాన్సెప్ట్ లోనూ, అభిప్రాయాల్లోను మార్పులు వస్తున్నాయి. ఈరోజుల్లో పిల్లలు చాలా చురుకుగా వుంటున ్రు. వాళ్ళకు కావలసిందేమిటో వాళ్ళే నిర్ణయిం చుకోగలరు' అనుకుని ఊరుకున్నారు తల్లిదండ్రులు.

అన్నయ్య పెళ్ళిసందడిలో శకుంతలత్తయ్యని చూసి చాలా సంబరపడింది హారతి. బాల్యస్మృతులన్నీ తలపోసి, తలపోసి తీయని కబుర్లు కలబోసుకుం దావిడతో. ఏటిగట్టున తనతో ఎన్నెన్నో ఆటలాడిన చిన్నారి బావ కుశలమ డిగి మురిసిపోయింది.

''ఇంకా జ్ఞాపకం పెట్టుకున్నావుటే అవన్నీనూ!'' అంటూ సంభ్రమాశ్చర్యా లతో శకుంతల యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా చేస్తున్న ప్రవరాఖ్యుడులాంటి తన కొడుకు కిషోర్ వైనం వివరిస్తోంటే శ్రద్ధగా వింది హారతి. ఆవిడ ఆహ్వా న్నానందుకొని ఒకసారి వస్తానని ప్రామిస్ కూడా చేసింది. ఆ తరువాత అ పాదడపా ఉత్తరాలు కూడా రాసుకుంటూండే వాళ్ళిద్దరూ. ఆక్రమంలో ముందుగా ఉత్తరం రాసి ఇప్పుడిలా వచ్చింది హారతి.

హారతి ఆగమనంతో ఆ ఇంట్లో కొత్తసందడి సంతరించుకుంటోంది. ''అత్తయ్యా.. అత్తయ్యా!'' అంటూ అరమరికలు లేకుండా మాట్లాడుతున్న హారతి సాన్నిధ్యంలో అంతకు ముందులా డల్‌గా లేకుండా, ఉత్సాహంగా, యాక్టివ్‌గా తిరుగుతున్న తల్లిని చూసి కిషోర్ మనసెంతగానో సంతోషప డింది.

యూనివర్శిటీకి వెళ్ళిరావడం, ఏవో బుక్స్ తిరగేయడం, టి.వి. ప్రోగ్రామ్స్ చూస్తుండటం తప్పితే తనెప్పుడైనా అమ్మ మనసుకు నచ్చేవిధంగా నాలుగు మాటలు మాట్లాడాడా! ఏవిటో... తన పద్ధతేదో తనది. అతనిలో ఈరక మైన ఆత్మవిమర్శ ఆరంభమైంది. హారతి వచ్చిన తరువాత ఆ అమ్మాయిని చూసినప్పుడల్లా అప్రయత్నంగా చెక్కిలి తడుముకుంటున్నాడు. లోలోపల ఏదో వింత పులకింత! రాత్రి నిద్రలో ఎన్నెన్నో పసిడికలలు. కిషోర్‌కంతా కొత్తకొత్తగా ఉంది. క్రొంగొత్త మధురభావాల ఊయల లూగుతోంది అతని మానసం.

అంతకుముందు తెల్లవారడమనేది యాంత్రికంగా ఉండేదతనికి, ఇప్పుడు నవనవోన్మేషమైన స్పందనలతో ప్రతి తెల్లవారుఝామూ ఆహ్లాదకరంగా వుంటోంది. అడక్కుండానే అత్యంత సమీపంగా వచ్చి ''బావా... కాఫీ'' అంటూ కప్పు అందించే హారతి చొరవకు ఆనందంగా ప్రతిస్పందించసా గాడు. ''బావా! సాయంత్రం ఏ లైబ్రరీకి వెళ్ళకుండా పెందలాడే ఇంటికి రావాలి. మనం పిక్చర్‌కి వెడుతున్నాం'' యూనివర్శిటీకి వెళ్ళబోయేముందు చెప్పింది హారతి.


''నో... వీలుకాదు. ముఖ్యమైన మీటింగొకటి ఉంది. అమ్మా, నువ్వూ వెళ్ళండి.'' టై సరిచేసుకుంటూ చెప్పాడు. ఆమె ఎదురుగా వచ్చి టై పట్టు కొని, అతని కళ్ళల్లోకి చూస్తూ గారంగా ''అంతేనా... వీలుకాదా?'' అంటూంటే, తడబడిపోతూ, ''చూద్దాం... వీలైతే తప్పకుండా వస్తానుగా!'' అన్నాడు.



## నూట రెండు శునకాలు!

ఇదివరలో డిస్నీ రూపొందించిన '101 డాల్‌మేటియన్స్' చిత్రం అఖండ విజయం సాధించి పిల్లల్నీ, పెద్దల్నీ విశేషంగా అలరిం చిన సంగతి మనకు తెలిసిందే. ప్రస్తుతం 'పప్పీస్ 102' పేరిట మరొక చిత్రం రాబో తోంది. ఆ సినిమాలోని కొన్ని తమాషా చిత్రా లివి. శునకాలు భలేగా వున్నాయి కదూ!

–కొడిమెల



# దాచుకోవలసినవి

హలో! మనలో చాలా ందికి తెలీదు కొన్నిటి సంగతి. మన జీవితం కొన్ని సంఘట నలు ఎలా మధురంగా మరపు నివిగా ఉండిపో తాయో, మరికొన్ని వస్తువుల్ని నీ మరికొందరు సన్నిహితుల్నిగానీ మనం మ పోలేం. ఎంతో అపురూపంగా దాచుకోవాలి టిని. ఈ బిజీ లైఫ్‌లో అంతటి తీరిక మనకి కపోవచ్చుగానీ, ఏదో ఒకనాడు తిరిగి మనకు గ స్తే అవి ఎక్కడ పెట్టామో, ఏం చేశామో ఎంతకీ గుర్తు రాదు సరి కదా ఎలా వున్నాయో కూడా తెలీదు. అందుకే మనం పదిలంగా ఏమేం దాచ ోవాలో తెలుసు కుందాం!

★ చిన్నప్పటి ఫొటోలను పదిలపరచుకోండి. మన పిల్లలకి, మనవలకి చూ స్తే తమాషాగా వుంటుంది. సరదా పడుతూ చ స్తారు.

★ చిన్నతనంలో మీరెం ఇష్టపడి కొను క్కున్న బొమ్మలు ఎన్నో ఉన్నా ప్రత్యేకంగా ఓ బొమ్మ మీ మనసుని దోచుకుంటుంది. దాన్ని దాచుకుని, మీ చరమదశలో దాన్ని చూస్తుంటే భలే థ్రిల్లింగ్‌గా వుంటుంది.



★ మీ మమ్మీ డాడీ మీకు కొనిచ్చిన గిఫ్ట్‌లు గానీ బట్టలుగానీ మీకు బాగా నచ్చిన ఐటెమ్‌గానీ దాచుకోండి.

★ చిన్నప్పటి ఫ్రెండ్స్‌తో దిగిన ఫొటోలు, పిక్నిక్‌కి వెళ్లినప్పటివి వుంటే దాచుకోండి. పె మనవలు, మునిమనవలతో వాళ్లని కలవలేకున్నా ఏనాడైనా తారసపడితే అవి చూసి నవ్వుకోవచ్చు హాయిగా.

★ ప్రేమలేఖలు అందుకున్నారా? వాటిని మాత్రం దాచుకుంటే గొడవలయిపోతాయి కాబట్టి, మనసు పొరల్లో దాచుకోండి పదిలంగా, రివైండ్ చేసుకుంటే మనసులో మధురస్మృతి రావాలంతే!

★ ఎవరు, ఎప్పుడు ఎక్కడ, ఎలా చనిపో తామో తెలీదు. మన బ్రతుకు బండి ఎక్కడ ఆగు తుందో తెలీదు మనకు. కనుకనే ఉన్నన్నాళ్లూ హేపీగా, జాలీగా బ్రతికేయాలి. కష్టాలు, కన్నీళ్లు ఎప్పటికీ ఉండేవే లైఫ్‌లో. ఏ నిశిరాత్రో, ఒంటరిగా వున్నప్పుడో మన చిన్నతనం, చిలిపితనం గుర్తు చేసుకుంటే పెదవులపై ఓ చిరుదరహాసం రావాలి.

అందుకే మరి చిన్న చిన్న జ్ఞాపకాలే మనకి ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయి ఒకోసారి! మర్చి పోరు కదూ!

**-విరజ**

---

''థాంక్యూ!'' అంటూ అతన్ని అల్లుకుపోయి పెదవుల మీద చుంబించింది.

''ఏయ్... హారతీ... ఏమిటిది . అమ్మ చూస్తే..'' కంగారుగా చూస్తూ అన్నాడు కిషోర్.

''అత్తయ్య బాత్‌రూమ్‌లో వు దిలే. మొద్దబ్బాయిగారూ! బొత్తిగా రసజ్ఞత లేకపోతే ఎలాగండీ! ఏదీ... ఇక డో ముద్దివ్వండి!'' అంటూ చెక్కిలి చూపిం చింది. సుతారంగా ఆమెని విడి ంచుకుంటూ ''ష్... లేటయిపోతుంది. నన్ను వెళ్లనీ'' అన్నాడు చేతి వా చూసుకుంటూ.

అతని నుంచి దూరం జరుగు ా ''అందుకే అన్నాడాయన'' అంది హారతి.

''ఎవరు? ఏమన్నాడు?''

''భాస్కర శతకకర్త ఏదో అన ్డులే. తమరికి లేటయిపోతోందిగా వెళ్ళి రండి.''

''ఫరవాలేదు. ఓ ఐదు నిము లు టైముందిలే... చెప్పు..'' షూ సరిచేసు కుంటూ అన్నాడు.

''చదువది ఎంత గల్గిన రసజ్ఞ యించుక చాలకున్న ఆ చదువు నిరర్థ కంబు... గుణసంయుతులెవ్వ మెచ్చరెచ్చటన్..'' అంటూ ఆపి తన ముఖ కవళికలు గమనించింది హారతి.

''భేష్! ఏమో అనుకున్నాను. న్నప్పుడు చదువుకున్న పద్యాలు కూడా బాగా జ్ఞాపకం పెట్టుకున్నావే'' అన్నాడు చిరునవ్వుతో.

సాయంత్రం ఐదింటికల్లా ము స్తాబై కిషోర్ కోసం ఎదురుచూస్తూ కూర్చుంది. కాని అతను రోజు మాదిరిగా తొమ్మిదింటికే వచ్చాడు.

''నేను చెప్పలేదూ, వాడంతే య్యా, ఇక మారడు, వాడిలోకం వాడిదే'' అంది శకుంతల నిరాశగా.

షూస్ విప్పి తన రూమ్‌లోకి ళుతున్న అతన్ని అనుసరించింది హారతి. చెంతకు వెళ్లి వారించినా వినకు ండా చొక్కా గుండీలు విప్పుతూ ''ఎంత వెయిట్ చేశానయ్యా నీకోసం.. బాల్యమిత్రుడివని ప్రేమిస్తే ఇంత చులకన చేస్తావా?'' అలకగా చూస్తూ డ చుట్టూ చేతులు వేసింది. అతని లోపల నరాలు జివ్వుమని లాగాయి. ండవేగం పెరిగింది. ఆమెని గాఢంగా హృద యానికి హత్తుకోవాలనిపించిం . ఏదో సంకోచం!

చొక్కా తీసి అవతలవేసి ఆమె అవతలకి వెళ్ళేదాకా అలాగే మ్రాన్పడి చూస్తుండిపోయాడు కిషోర్. తరువాత స్నానం చేసేటప్పుడు గుర్తొచ్చింది చెప్పిన పద్యం.

'మొద్దబ్బాయని పేరు కూడా పెట్టేసింది' అనుకుని నవ్వుకున్నాడు.

అలముకున్న కలలలో హారతి కవ్వింపులు హృదయాన్ని గిలిగింతలు పెడు తూంటే, అంతులేని తమకంతో హారతిని తన గాఢ పరిష్వంగంలో బంధించ డానికి ఆరాటపడుతూ 'హారతీ! హారతీ!' అంటూ కలవరిస్తోన్న కిషోర్ ఎదుట ప్రత్యక్షమై ''బావాకాఫీ!'' అంది మురిపెంగా అందాల చందమామ లాంటి అతని వదనాన్ని కన్నులారా వీక్షిస్తూ హారతి.

అరుణోదయంతో విచ్చుకున్న తామరలవంటి కన్నుదోయితో సృష్టిలోని సౌందర్యమంతా రాశిపోసుకుని సాక్షాత్కరించిన ప్రభాతసుందరివలె కన్పి స్తున్న హారతిని తిలకించి పులకించి పోయాడు కిషోర్.

కాఫీ కప్పందుకొని పక్కన పెట్టి, ఆమెను తన మీదకు లాక్కొని బిగికౌగి లిలో బంధించాడు. హారతితోపాటు ఆ అందమైన తెల్లవారుఝాము కూడా పరవశించి ప్రకాశించింది. అప్పుడే అటుగా వచ్చిన శకుంతల ఆ దృశ్యాన్ని చూసీ చూడనట్లు సంబరంగా, వడివడిగా హాల్లోకి వచ్చింది.

ఆ సాయంత్రం హారతితోపాటు ట్రైన్‌లో ప్రయాణంచేస్తూ అడిగింది శకుం తల ''వాడంతట వాడే హారతిని చేసుకుంటాను. ముహూర్తం పెట్టించమ్మా! అనేలా చేశావు. ఎలా సాధ్యమైంతే పిల్లా!?''

''అత్తయ్యా నువ్వు తెలుసుకోవాలనుకుంటున్నావు కనుక మొహమాటం లేకుండా చెప్తున్నాను విను. ఈకాలం అబ్బాయిలు చొరవగా వ్యవహరించే అమ్మాయిల్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. కిషోర్ గురించి, అతని స్వభావం గురించి పూర్తి డిటైల్స్ ముందే నాకందించావు కాబట్టి, నేను చక్కగా ప్లాన్ చేసుకుని వచ్చాను. తనంతటతానే నా దగ్గరికి వచ్చి చేరి సరస మాడాలని, నేలచూపులు సారించే అమ్మాయిలాగా వుండిపోలేదు నేను. నన్ను రిసీవ్ చేసుకోవడానికి స్టేషన్‌కి వచ్చినప్పుడే ముద్దుపెట్టి ముగ్గులోకి దింపాను'' అంటూ కిలకిలా నవ్వింది హారతి.

''కొంటెపిల్ల!'' అని హారతిని దగ్గరగా తీసుకొని ఆప్యాయంగా నుదుటి మీద చుంబించింది శకుంతల. ★